genesis Burson-Marsteller

impact
www.impactmeasurement.co.in

Date : 19-Oct-2011 Edition : Hyderabad Page No.: 13 Page Name: n.a. Size: 124.34 sq. cm

Sector: FMCG Circulation: 272440 AVE: INR 0.00 Frequency: Daily

Publication: Sakshi Title: 7up star with Allu Arjun -Season 2

News Monitored for: Pepsi - Brands

# Sakshi

### ఈ ఏడాదికి రెండంకెల వృద్ధిపై

# పెప్సీ ఇండియా ధీమా

- అల్లు అర్జున్‌తో యాడ్‌లో నటించేందుకు కొత్త కంటెస్ట్
- రాష్ట్రంలో 8 నగరాల్లో డ్యాన్సర్ల ఎంపిక

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: శీతల పానీయాల తయారీ సంస్థ పెప్సీకో ఇండియా.. ఈ ఏడాది దేశంలో తమ అమ్మకాల్లో రెండంకెల వృద్ధిని ఆశిస్తోంది. అత్యధికంగా అమ్ముడయ్యే 7-అప్‌తో పాటు ఇతర బ్రాండ్లలోనూ రెండంకెల వృద్ధిని ఆశిస్తున్నామని పెప్సీకో ఇండియా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్-మార్కెటింగ్(బెవరేజెస్-ఫ్లేవర్స్) రుచిర జైట్లీ తెలిపారు. దక్షిణాదిలో అమ్మకాల వృద్ధికి తమ బ్రాండ్ అంబాసిడర్ అల్లు అర్జున్ దోహదపడినట్లు ఆమె పేర్కొన్నారు. '7-అప్ స్టార్ విత్ అల్లు అర్జున్-సీజన్ 2' అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా మంగళవారం ఇక్కడ మీడియా సమావేశంలో రుచిర మాట్లాడారు. ఈ నెల 23న ప్రారంభమై నవంబర్ 23 వరకు కొనసాగే ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని హైదరాబాద్, వరంగల్, కర్నూలు, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నం నగరాల్లో డ్యాన్సర్లను ఎంపిక చేస్తారు. వీరి నుంచి 20 మందిని షార్ట్‌లిస్ట్ చేసి హైదరాబాద్‌లో తదుపరి పోటీని నిర్వహిస్తారు. ఇందులో నుంచి ఫైనల్‌గా ఏడుగురిని ఎంపిక చేసుకొని, అల్లు అర్జున్‌తో చేసే వీడియో యాడ్‌లో నటించే అవకాశాన్ని కల్పిస్తారు. బెంగళూరులోనూ డ్యాన్సర్ల ఎంపిక ఉంటుంది.

**రామ్‌చరణ్‌తో సినిమా లేదు...:** ఇప్పట్లో హీరో రామ్‌చరణ్‌తో సినిమా చేసే ఉద్దేశం లేదని అల్లు అర్జున్ స్పష్టం చేశారు. త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో తర్వాతి సినిమా చేస్తున్నట్లు చెప్పారు. భుజానికి జరిగిన ఆపరేషన్ నుంచి కోలుకొంటున్నానన్నారు.



**హైదరాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో అల్లు అర్జున్‌తో పెప్సికో ఇండియా ప్రతినిధి రుచిర జైట్లీ**



© Sakshi